# ఈవీఎంలొద్దు

- ఓటు ఎటుపోతోందో తెలియదు
- మళ్లీ బ్యాలెట్ పద్ధతి రావాలి
- మహానాడులో బాబు వ్యాఖ్య
- రాష్ట్ర కమిటీలు రద్దు

హైదరాబాద్ - న్యూస్‌టుడే

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పద్ధతి నుంచి మళ్లీ బ్యాలెట్ పద్ధతికి రావాలని తెదేపా అధినేత చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో ఓటు వేయడం తప్ప... ఆ ఓటు ఎవరికి వెళ్లిందనేది యంత్రానికి తప్ప, ఓటు వేసిన వారికి కూడా తెలీదన్నారు. తాను మొన్న కుప్పం నియోజకవర్గం గుడిపల్లి గ్రామం వెళ్లినప్పుడు ఓ ముసలామె తనను గట్టిగా పట్టుకుందని, మళ్లీ బ్యాలెట్ మీద ఓటేసే పాత పద్ధతి రావాలని అడిగిందని చెప్పారు. మహానాడులో గురువారమిక్కడ చంద్రబాబు ప్రసంగించారు. తమిళనాడులో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వద్దని అన్నాడీఎంకే అధినాయకురాలు జయలలిత కూడా అంటున్నారని గుర్తుచేశారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోనూ పలుచోట్ల ఈవీఎంలు సరిగా పనిచేయలేదన్నారు. ఒక్కోచోట సాయంత్రం వరకు అవి పనిచేయలేదని, మరోచోట ఓ పార్టీకి ఓటేస్తే మరో పార్టీకి పడుతుండడంతో మళ్లీ చెక్ చేశారన్న వార్తలూ వచ్చాయన్నారు. అలాగే కౌంటింగ్ రోజు కొన్ని ఈవీఎంలు ఓపెన్ కాలేదని తెలిపారు. 15, 20 వేలతో అభ్యర్థి గెలిస్తే ఫర్వాలేదు కానీ... 500, వెయ్యి ఓట్లతో గెలిచేచోట్ల... ఏదైనా ఓ ఈవీఎం ఓపెన్ కాకుంటే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధి చెందిన, బాగా అక్షరాస్యత ఉన్న దేశాల్లోనూ... అమెరికాలాంటి దేశంలోనూ ఈవీఎంలను కాకుండా బ్యాలెట్ పద్ధతిని అనుసరిస్తున్నారని గుర్తుచేశారు. అంతకుముందు పార్టీ నేత రావుల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ... ఈవీఎంలపై అనేక

(మిగతా 2లో)



తెదేపా శ్రేణులనుద్దేశించి ప్రసంగిస్తున్న చంద్రబాబు. వేదికపై యనమల, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్